

మైలార్‌దేవ్‌పల్లిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు బొట్టు పెట్టి హారతి పడుతున్న మహిళలు

# కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి

- ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్
- నియోజకవర్గంలో భారీగా ర్యాలీలు
- చివరిరోజు ప్రచారం జోరు
- ఇంటింటా పర్యటించిన శ్రేణులు

మణికొండ, నవంబర్ 28: రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా మంగళవారం నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల్లో చివరిరోజు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుపై ఓటువేసి ప్రజలంతా మద్దతు పలకాలంటూ నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, ఖానాపూర్ గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ టి.కృష్ణ, కౌన్సిలర్ అరుణజ్యోతి తదితరులు వేర్వేరుగా ప్రచారాలను చేపట్టారు. అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ సర్కారు ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని, గడిచిన మూడు పర్యాయాలు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చారంటూ ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు, భిక్షపతి, రాజేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మరోసారి మెజార్టీతో గెలిపించాలి

శంషాబాద్ రూరల్, నవంబర్ 28: రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ప్రకాశ్ గౌడ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని శంషాబాద్ మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు కోరారు. మండలంలోని నర్కూడ, సుల్తాన్‌పల్లి, కవ్వగూడ, చౌదర్‌గూడ, మల్కారం, కాచారం, జూకల్, పెద్దషాపూర్, పాలమాకుల, పెద్దతూప్ర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని నర్కూడ గ్రామంలో జడ్పీటీసీ నీరటి తన్విరాజు, పెద్దతూప్ర గ్రామంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. దీంతో పాటు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లిలో మాజీ సర్పంచ్ జిట్టె సిద్ధులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

### ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపిచాలి

బండ్లగూడ, నవంబర్ 28: ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిచాలని బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లిలో ఇంటింటా తిరిగి ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రజలందరూ ఆయన చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.



నార్సింగిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ తదితరులు



గొల్లపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ జిట్టె సిద్ధులు



ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తూ ప్రచారం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి



ఇంటింటా ప్రచారం చేస్తున్న నార్సింగి 7వ వార్డు కౌన్సిలర్ అరుణజ్యోతి తదితరులు



ఖానాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నార్సింగి సింగిల్ విండో చైర్మన్ కృష్ణ తదితరులు

### నేడు ఈవీఎంల పంపిణీ..

మణికొండ, నవంబర్ 28: రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నేడు ఈవీఎంల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ యూనివర్సిటీ ప్రాంగణంలో చేపట్టనున్నామని రిటర్నింగ్ అధికారి మల్లయ్య గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 542 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ఒక్కో పోలింగ్ బూత్‌కు ఇద్దరు ప్రిసైడింగ్ అధికారులు, ఒకరు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, ఓ పోలీస్ అధికారి, సిబ్బంది ఒకరు బాధ్యులుగా ఉంటారని తెలిపారు. మొత్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా 41 రూట్లల్లో ప్రిసైడింగ్ అధికారులను ఈవీఎంలను అందజేసి పంపించనున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 6వేల మంది సిబ్బంది నియమించినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు ఎక్కడా విఘాతం కలుగకుండా శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.